ప్రజాశక్తి

గురువారం 17 ఆగస్టు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

రైతన్నకు వారబందీ కష్టాలు

- 10 రోజుల్లో ఐదు రోజులే కాల్వలకు నీరు
- ఇంజన్లకు అదనంగా ఖర్చు
- పట్టిసీమ, పులిచింతల నుంచి తగ్గిన నీటి సరఫరా

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణాడెల్టా రైతులకు వారాబందీ నీటి కష్టాలు మొదలయ్యాయి. ఇరిగేషన్ అధికారులు దీనిపై ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారు. గురువారం నుంచి కాల్వ ఆయకట్టులో ఎగువ భాగానికి ఐదు రోజులు, దిగువ భాగానికి మరో ఐదు రోజుల చొప్పున నీటిని విడుదల చేయనున్నారు. పట్టిసీమ, పులిచింతల నుంచి నీటి లభ్యత తగ్గడంతో వారాబందీ పద్ధతిని అమలు చేయాలని నిర్ణయించినట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. కాల్వల ద్వారా విడుదలవుతున్న నీరు చాలక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఖరీఫ్ సీజన్లో కృష్ణా తూర్పు డెల్టాలో అత్యధికంగా 4 లక్షల ఎకరాల్లో వరి పంట సాగవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు 2 లక్షల 95 వేల ఎకరాల్లో సాగు చేపట్టారు. మరో లక్షా ఐదు వేల ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉంది. వరి పంట సాగులో అన్ని దశల్లోనూ నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ భూములకు రైవస్, బందరు, కెఇబి, ఏలూరు కాల్వల ద్వారా రోజువారీగా 1200 క్యూసెక్కుల వరకు నీరు విడుదల చేయాలి. అయితే పులిచింతల ప్రాజెక్టు నుంచి ఐదు వేలు, పట్టిసీమ నుంచి 4,200 క్యూసెక్కుల నీరు మాత్రమే ప్రకాశం బ్యారేజీకి చేరుతోంది. తూర్పు డెల్టాకు 5,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అవసరమైన నీటిలో సగం కన్నా తక్కువగా కాల్వలకు నీరు విడుదలవుతోంది.

ఆయిల్ ఇంజన్లకు అదనపు ఖర్చు

కాల్వల శివారు భూములున్న కోడూరు, నాగాయలంక, కృత్తివెన్ను, బంటుమిల్లి తదితర సముద్ర తీర ప్రాంత మండలాలతోపాటు ఇటీవల ముంపుకు గురై పూర్తిగా పాడైపోయిన పలు ప్రాంతాల్లో తిరిగి నాట్లు వేయాల్సి ఉంది. ఈ దశలో కాల్వలకు నీటి లభ్యత తగ్గడంతో సాగు మందగించింది. వేసవిని తలపించేలా ఎండలు పెరిగాయి. సాగుచేస్తున్న వరి పొలాలను సంరక్షించుకునేందుకు, శివారు భూముల్లో నాట్లు వేసేందుకు అంతటా నీరు అవసరం ఏర్పడింది. కాల్వలకు విడుదలవుతున్న నీరు పొలాల్లోకి పారకపోవడంతో రైతులు పలు ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఎకరాకు వెయ్యి రూపాయలు అదనంగా ఖర్చవుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఆయిల్ ఇంజన్లకు నీరందడం లేదు.

పూర్తిస్థాయిలో పనిచేయని పట్టిసీమ

ఎల్‌నినో ప్రభావంతో డెల్టాలో అతివృష్టి, అనావృష్టి రెండు ఏర్పడుతున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. జులైలో భారీగా కురిసిన వర్షాలకు 1.29 ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైంది. ఈనెలలో అధికంగా ఎండలు వేయడంతో పంటల సంరక్షణకు నీటి అవసరం (మిగతా 6లో)

కేశినేని బ్రదర్స్ మధ్య సఖ్యత కుదిరేనా?

కేశినేని చిన్ని, కేశినేని నాని

ప్రజాశక్తి - విజయవాడ : ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల పరిధిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జరగనున్న నేపథ్యంలో మరోసారి ఆ పార్టీలోని గ్రూపు విభేదాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఆయన సోదరుడు కేశినేని చిన్ని రెండు శిబిరాలుగా విడిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ రెండు శిబిరాలు లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు ఎంత వరకు కలిసి పనిచేస్తాయో ప్రశ్నార్థకంగా మారింది. వీరి మధ్య విభేదాలు ఎంపి నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ

లోకేష్ పాదయాత్రపై శ్రేణుల్లో ఆందోళన

నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉంటుందని ఆ పార్టీకి చెందిన ద్వితీయ శ్రేణి నేతలు బాహాటంగానే చెబుతున్నారు. టిడిపిలో చిచ్చుపెట్టింది చిన్నియేనని ఎంపి నాని గ్రూపు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. "చిన్ని వద్ద డబ్బుంది... ఖర్చు పెడతానన్నారు... పెట్టుకోమని పార్టీ అధినాయకత్వం చెప్పింది...అంతే తప్ప మరొకటి ఏమీలేదు...ఆరునూరైనా చివరకు విజయవాడ ఎంపి సీటు ఖచ్చితంగా కేశినేని నానికే ఖాయమవుతుంది" అని తూర్పు నియోజకవర్గంలోని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారు. కుటుంబ పరంగా, ఆస్తుల పరంగా కేశినేని బ్రదర్స్ మధ్య విభేదాలుంటే వాటిని అంతర్గతంగా పరిష్కరించుకోవాలి తప్ప వాటిని చిన్ని పార్టీలోకి చొప్పించి పార్టీ శ్రేణులను రెండు గ్రూపులుగా చీల్చారని ఆ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల వరకు నాని వద్ద ఉన్న పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు డబ్బులు బాగా ఖర్చుపెడుతున్న చిన్ని వద్దకు వెళుతున్నారని నాని గ్రూపు నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్నికి రాజకీయాలంటే తెలియదని, డబ్బున్నంత మాత్రాన ఎంపి అయిపోతారా అని ప్రశ్నిస్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నానిని దూరం పెట్టడం అంత సులువైన పని కాదని అంటున్నారు. ఇప్పటి వరకు ఎంపి నానినే ఢిల్లీ స్థాయిలో కూడా పార్టీ వ్యవహారాలను చక్కబెట్టుకు వస్తున్నారని, (మిగతా 6లో)

చిన్నికి బాధ్యతల విషయం తెలియదు

మైనార్టీ విభాగం నేత ఎం.ఎస్. బేగ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నారా లోకేష్ యువగళం పాదయాత్ర బాధ్యతలు కేశినేని శివనాథ్ (చిన్ని)కి అప్పగించారనటం సరికాదని, అధికారికంగా ఎవరూ తమకు ఈ విషయం చెప్పలేదని టిడిపి పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎం.ఎస్.బేగ్ తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం భవానీపురంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంపి కేశినేని నానికి పార్టీ అధిష్టానం పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించిందని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలోనే 22 డివిజన్లకు టిడిపి అధ్యక్ష కార్యదర్శులను నియమించామని తెలిపారు. తాము లోకేష్ యువగళం పాదయాత్రకు భారీ ఎత్తున స్వాగతం పలుకుతామని బేగ్ చెప్పారు.

నాని వర్సెస్ బుద్ధా

- 'పశ్చిమం'లో ఆధిపత్యపోరు
- తమ్ముళ్ల మధ్య ముదిరిన విభేదాలు
- చిన్నికి లోకేష్ పాదయాత్ర బాధ్యతలు ?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : లోకేష్ యువగళం పాదయాత్ర ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో టిడిపిలో గ్రూపు విభేదాలు మరింత తీవ్రం కావడం ఆ పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కేశినేని శ్రీనివాస్ (నాని) వర్సెస్ బుద్ధా వెంకన్న అన్నట్లుగా పరిస్థితి ఉంది. ఇప్పటికే వారు వేర్వేరుగా కార్యాలయాలు నిర్వహిస్తూ పార్టీ వ్యవహారాలు సాగిస్తున్నారు. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలోని 39వ డివిజన్ (మిగతా 6లో)

నవంబర్ 26న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

విగ్రహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి సురేష్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మి వీఎంసి కమిషనర్ దినకర్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా విజయవాడలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నవంబర్ 26న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తారని మున్సిపల్ పరిపాలన పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతుల ఆమోదం రోజైన ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, వీఎంసి మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్లతో కలిసి మంత్రి సురేష్ పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ (మిగతా 6లో)

హృదయపూర్వక అభినందనలు...

కృష్ణాజిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి బాటలు వేస్తూ... విలువైన సూచనలు, సలహాలు ఇస్తూ, కృష్ణాజిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలబెడుతూ పలు జిల్లాలకు మార్గదర్శకులుగా వుంటూ రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ అధికారిగా రాష్ట్ర పర్యాటకశాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీమతి ఆర్.కె.రోజా మరియు జిల్లా కలెక్టర్ శ్రీ పి.రాజాబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా ఇవే మా హృదయపూర్వక అభినందనలు...

ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్న జిల్లా పంచాయతీ అధికారి శ్రీ ఎస్.వి.నాగేశ్వర్ నాయక్

సి.వి.ఎల్.ఎస్.ఆర్.వి. ప్రసాద్ కార్యదర్శి, బాపులపాడు గ్రామపంచాయతీ, కృష్ణాజిల్లా.

యువ ఓటర్ల నమోదుకు సహకరించాలి: కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన పై నగరంలోని కలెక్టరేట్‌లో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ ఎస్ డిల్లీరావు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సంయుక్త సవరణలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాలతో ఓటర్ల జాబితా పరిశీలనను జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తున్నమన్నారు. ఇప్పటికే 65 శాతం పైగా పూర్తి చేశామని, ఈనెల 21 వ తేదీ లోగా నూరు శాతం సర్వే పూర్తి చేస్తామన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ను, బూతు స్థాయి అధికారుల సమన్వయముతో ఓటర్ల జాబితా సవరణను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసేందుకు సహకారం అందించాలన్నారు. యువ ఓటర్లు ముఖ్యంగా 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గలిగిన యువతను ఓటర్లగా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. అర్హత ఉన్న యువతను గుర్తించి ఓటర్లగా నమోదు చేయాలని బిఎల్‌ఓలను ఆదేశించామన్నారు. నగరంలోని తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో మరింత వేగవంతం చేసేలా అధికారులను ఆదేశించామన్నారు. కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా ఆదేశించామన్నారు. జిల్లాలో 23.47 లక్షల జనాభా అంచనా కాగా ఎలక్టోరల్ పాపులేషన్ రేషియో (ఇపి రేషియో) ప్రకారం కనీసం 16 లక్షల 40 వేలు వరకు ఓటర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితా నూరుశాతం స్వచ్ఛీకరణతో ఎటువంటి తప్పులు లేని జాబితా రూపొందించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలు ప్రతినిధులు జిల్లాలో జరుగుతున్న డోర్ టు డోర్ వెరిఫికేషన్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. బిఎల్వోలు జాబితా పరిశీలనను మరింత వేగవంతం చేసేలా ఆదేశించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు దష్టికి తీసుకొచ్చారు.సమావేశంలో డిఆర్ఓ కే.మోహన్ కుమార్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, వైఎస్ఆర్‌సిపి ప్రతినిధి వై ఆంజనేయ రెడ్డి, టీడీపీ ప్రతినిధి ఎల్ శివరాం ప్రసాద్,, సిపిఐ-యం ప్రతినిధి వై సుబ్బారావు, బిజెపి ప్రతినిధులు పి. శ్రీహరి, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి డి. శామ్యూల్ కుమార్ పాల్గొన్నారు.

బిజెపిని గద్దె దించుదాం : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ప్రభాస్ కాలేజీ ఆటో స్టాండ్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతూ పాలన సాగిస్తుందన్నారు. ఇటువంటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని గద్దించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రాజ్యాంగ పీఠికను సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ఎ. నాగబ్రహ్మం, షేక్ బాజీ, అరవ అనిల్‌కుమార్, బి.విజయ్ కుమార్, డి.కాళేశ్వరరావు, ఎస్.కె నన్నేవలి, వై.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఎఎస్‌ఐకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో

విధులు నిర్వహిస్తున్న ఎఎస్‌ఐ శ్రీనివాసరావు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎఎస్‌ఐకు పలువురు అభినందనలు తెలిపారు.

శ్రీవిద్యాంజలిలో వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక శ్రీవిద్యాంజలి హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మసాజ్ సెంటర్ ముసుగులో వ్యభిచారం

నిర్వాహకురాలి అరెస్టు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురంలో తనిష్క బ్యూటీ వరల్డ్ అండ్ స్పా పేరుతో నిర్వహిస్తున్న మసాజ్ సెంటర్లో వ్యభిచారం జరుగుతున్నదని వచ్చిన సమాచారంపై భవానీపురం పోలీస్‌లు బుధవారం దాడి నిర్వహించారు. అందులో కొంతమంది మహిళా బాధితులతో ఆర్గనైజర్ అయిన సంపర శ్రీవిద్య, ఆమె భర్త సత్యనారాయణ అనువారు వ్యభిచారం నిర్వహిస్తున్నారని విచారణలో తేలటంతో కేసు నమోదు చేసి, స్పా పేరుతో నిర్వహిస్తున్న మసాజ్ సెంటర్ నిర్వాహకురాలు సంపర శ్రీవిద్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో వున్న భర్త సత్యనారాయణ కోసం పోలీసులు గాలిస్తున్నారు., బాధితులను కౌన్సెలింగ్ నిమిత్తం హోమ్‌కు తరలించినట్లు భవానీపురం సిఐ సలాం తెలిపారు.

విజయభాస్కరరెడ్డి జయంతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో బుధవారం మాజి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్, పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసుదాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ అచ్యుత్ బాబు, డైరెక్టర్ డా. రమేష్ కార్డియాలజిస్ట్, ఆంధ్ర హాస్పిటల్స్ డా. కాట్రగడ్డ వికాస్ -ఎంఎస్ ఆర్థో, షైన్ హాస్పిటల్స్ డా. వేణు నాద్నేడ్ల, అమరావతి హాస్పిటల్స్ డా. ఎన్. శశిదర్, దూహిత డెంటల్ కళాశాలకు చెందిన వారు 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ పి. లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ. పతంజలి శాస్త్రి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, విభాగాధిపతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అను మై బేబీకి శ్రీలంక మంత్రి ప్రశంస

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: స్త్రీ, శిశు సంరక్షణ, ప్రసూతి వైద్య సేవలు, నవజాత శిశు వైద్య సేవల్లో కోస్తాంధ్రలో అత్యుత్తమ ఆసుపత్రిగా పేరొందిన అను మై బేబీని శ్రీలంక ఆహార భద్రత, వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి సతాశివం వియలందేరన్ ప్రశంసించారు. ఇటీవల నగరంలో పర్యటించిన మంత్రి ఎనికేపాడులోని అను మై బేబీ ఆసుపత్రిని సందర్శించారు. అను మై బేబీలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను పరిశీలించి, అంతర్జాతీయ స్థాయి చికిత్సా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ప్రసూతి వైద్య సేవలతో పాటు సంతాన సాఫల్య చికిత్సలను అందిస్తున్నామని అన్నారు. అనేక హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో విజయవంతంగా చికిత్సలు అందించామని చెప్పారు. ప్రసవానికి ముందు చికిత్సలతో

పాటు, ప్రసవానంతరం అత్యాధునిక మాతా శిశు సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రికి వివరించారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీదేవి, అను మై బేబీ వైద్యులు డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ దుర్గానాగరాజు, డాక్టర్ బి. లలిత,డాక్టర్ మంజుశ్రీలను మంత్రి సతాశివం అభినందించారు.

దుర్గమ్మ సన్నిధిలో స్పీకర్ తమ్మినేని

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

హుండీల ఆదాయం రూ.2.28 కోట్లు

దుర్గగుడి హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. 14 రోజులకు సంబంధించి హుండీలను లెక్కించగా నగదు: రూ.2,28,24,147, బంగారం 557 గ్రాములు, వెండి 5.210 కిలోలు హుండీ ద్వారా వచ్చింది. అలాగే ఆన్‌లైన్ ఈ-హుండీల ద్వారా రూ.82,018 భక్తులు విరాళంగా సమర్పించారు. ఈ నేపధ్యంలో హుండీ లెక్కింపునకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు చింకా శ్రీనివాసులు, దేవాదాయ శాఖ అధికారులు అనూరాధ, జి. శ్రీనివాస్, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

రేపు అజెంట్ మెగా స్టడీ అబ్రాడ్ ఫెయిర్

అమెరికా, కెనడా విద్యాసంస్థల ప్రతినిధులు రాక

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విదేశాల్లో ఉన్నత విద్య, స్కాలర్షిప్ వంటి వాటి వివరాలను తెలియచేయడం తో పాటు, అడ్మిషన్స్ నిర్వహించేందుకు ఈ నెల 18న అజెంట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్వర్యంలో మెగా స్టడీ అబ్రాడ్ ఫెయిర్ జరుగుతుందని సెంటర్ మేనేజర్ వై.ప్రశాంత్ తెలిపారు. డివి మనార్ హోటల్ ఎదురుగా గల సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమెరికా, కెనడా విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్ కోసం ఈ ఫెయిర్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే విదేశీ విద్య పై ఉచిత అవగాహన సదస్సు కూడా జరుగుతుందని అన్నారు. ఈ ఫెయిర్‌లో అమెరికా, కెనడా దేశాలకు చెందిన ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్స్ రానున్నారని, అక్కడి విద్యా విధానం, స్కాలర్షిప్, హాస్టల్, ఉపాధి అవకాశాలు గురించి వివరిస్తారని తెలిపారు. ప్రతిష్టాకమైన వెబ్ స్టార్, మియామీ, పసిఫిక్, ఇలినియస్, చికాగో, డేటన్ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.స్పాట్ అడ్మిషన్ పొందిన వారికి స్టూడెంట్ లోన్ సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. అమెరికా, కెనడా దేశాలలోని విద్యా సంస్థలలో గతంలో తమ సంస్థ ఎంతో మందికి విద్యా అవకాశాలను కల్పించిందని తెలిపారు. వీసా సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3.30 గంటల వరకు జరుగుతుందన్నారు. వివరాలకు 8097559444, 0866-6912525 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

బ్యానర్లకు అనుమతివ్వాలని టిడిపి వినతి

ప్రజాశక్తి-విజయవాడ: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవాడ నగరంలో జరిగే రూట్లలో తోరణాలు, డెకరేషన్, బ్యానర్లు, వెల్‌కం ఆర్చిలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో విఎంసి చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్‌కు టిడిపి కార్పొరేటర్లు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ...నారాలోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరుగుతుందన్నారు. 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. 19, 20 తేదీల్లో పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల పరిధిలోని పలు రూట్లలో పాదయాత్ర జరుగుతుందన్నారు. ఈ రూట్లలో ప్రచారం నిమిత్తం తోరణాలు, డెకరేషన్, బ్యానర్లు, వెల్‌కమ్ ఆర్చలు, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, పి శివశాయిప్రసాద్, సిహెచ్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

రసాయనిక పాయిజనింగ్‌పై సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

నేర్చుకోవడం అనేది ఎప్పటికీ ముగిసిపోని ప్రక్రియ అని వైద్య శాస్త్రంలో తాజా పురోగతులలో అప్‌డేట్‌గా ఉండాల్సిన అవసరం ఉందని ఐఎంఎ సెక్రటరీ జనరల్ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ అన్నారు. నేషనల్ పాయిజన్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా వైద్యులకు వైద్య సిబ్బందికి కంటిన్యూ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని రసాయనిక పాయిజనింగ్ నిర్ధారణ, నిర్వహణ అనే అంశంపై నిర్వహించింది. ఈసందర్భంగా వర్చువల్‌గా జరిగిన కార్యక్రమంలో తొలుత ఫుడ్ సెఫ్టీ నిపుణులు డాక్టర్ దేబబ్రత పాయిజనింగ్ గురించి వాటి విధి విధానాల గురించి తెలియచేశ్యారు.అలాగే ప్రమాదవశాత్తూ జరిగిన రసాయన పాయిజనింగ్ నిర్ధారణ, నిర్వహణ చికిత్సా విధానాలపై వైద్యులకు తెలియచేశారు. రసాయనిక పద్దతులు, పాయిజనింగ్‌పై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు, వైద్యులు పాల్గొన్నారు.

మహీంద్రా ట్రాక్టర్ విడుదల

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

మహీంద్రా సంస్థ ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ లైట్ వెయిట్ ట్రాక్టర్ ఓజాను మార్కెట్లోకి విడుదల చేసినట్లు మహీంద్రా అండ్ మహీంద్రా ఫార్మ్ ఎక్విప్‌మెంట్ సెక్టార్ అధ్యక్షులు హేమంత్ సిక్కా తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ట్రాక్టర్లను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కొత్త ఓజా ట్రాక్టర్ చక్కటి డిజైన్ ఇంజనీరింగ్‌తో పాటు, ట్రాక్టర్ టెక్నాలజీలో అత్యాధునిక ఆవిష్కరణలను అందించడానికి లైట్ వెయిట్ 4 డబ్ల్యుడి ట్రాక్టర్‌ను మార్పు చేసి తీసుకువచ్చినట్లు తెలిపారు. సబ్ కాంపాక్ట్, కాంపాక్ట్, స్మాల్ యుటిలిటీపై మూడు ట్రాక్టర్లను అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు మహీంద్ర డీలర్‌షిప్ వద్ద తెలుసుకోవచ్చని తెలిపారు.

రాష్ట్రపతికి ఎపిపిఎఫ్ వినతి

ప్రజాశక్తి-భవానీపురం

గత కొంతకాలంగా క్రైస్తవ మైనారిటీల పైన దేశవ్యాప్తంగా జరుగుతున్న అణచివేతను నిరసిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకి ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ (ఏపీపీఎఫ్) ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు కలెక్టర్ కార్యాలయం ద్వారా బుధవారం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీపీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కంచర్ల కపా కిరణ్, గౌరవ అధ్యక్షులు పి ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శి ముప్పా పరిశుద్ధ బాబు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ పిల్లా ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో చేర్పులు

మార్పులకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-గన్నవరం : జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి 2023- 24 ప్రవేశ పరీక్ష కొరకు ఆన్ లైన్ లో అప్లయ్ చేసుకొనుటకు కొన్ని పరిపాలన కారణముల వల్లన చివర తేది 25 వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ఆన్ లైన్ లో అప్లయ్ చేసుకున్న వారిలో ఏదైనా తప్పులు దొర్లి ఉంటే సవరించు కొనటకు నవోదయ విద్యాలయ సమితి వారు ఈనెల 26, 27తేదీల్లో అవకాశం కల్పించారన్నారు. కావున పొరపాటు నింపిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి కోరారు.

పంటపొలాల పరిశీలన

ప్రజాశక్తి- ఉయ్యూరు : ప్రతిరైతు వారి గ్రామ పరిధిలో రైతు భరోసా కేంద్రంను సంప్రదించి సాగు చేస్తున్న పైరునమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి బి.నిస్సీగ్రేస్ అన్నారు. గండిగుంటలో బుధవారం క్షేత్రస్థాయిలో పంటపొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏ సర్వేనంబరులో ఏపంట వేశారో, విత్తనం రకం, విస్తీర్ణం, విత్తనం వేసిన తేదీ తదితర అంశాలను గ్రామ వ్యవసాయ సహాయకులకు ఇచ్చి పంట నమో దు చేసుకోవాలన్నారు. ఉద్యాన పంటలు, ఇతర పంటలు తప్పనిసరిగా పంట నమోదు చేయాలన్నారు. ఈ-క్రాప్ నమోదు వల్ల ప్రయోజనాలను రైతులకు వివరించి అందరు పంట నమోదు చేసుకుని ప్రభుత్వం నుండి అందే పథకాలు, ప్రయోజనాలు పొంచా లన్నారు.

హలో లోకేష్ ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : యువగళం పాద యాత్రలో భాగంగా నిర్వహించనున్న హలో లోకేష్ కార్యక్రమానికి గుడివాడ నియోజిక వర్గం నుంచి యువత పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. బైపాస్ రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యాలయం వద్ద నుంచి బస్సు, 25 ద్విచక్ర వాహనాల ద్వారా ర్యాలీగా యువత బయలుదేరి వెళ్ళారు. ఈ ర్యాలీని బుధవారం తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము దేశం పార్టీ జండా ఊపి ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెం డాన్ బాస్కో స్కూల్ సెంటర్ నందు జరిగే ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాల్గొని యువతతో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు.

సముద్రపు కరకట్టలు అభివృద్ధి చేయాలని పాదయాత్ర

పాదయాత్ర చేస్తున్న బుద్ధప్రసాద్, తదితరులు

ప్రజాశక్తి-కోడూరు : సముద్రపు కరకట్ట అభివద్ధిని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో తీర గ్రామాలకు పెను ముప్పు పొంచి ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం సముద్రపు కరకట్టలు అభివద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ కోడూరు మండలం పాలకాయ తిప్ప నుంచి బసవవానిపాలెం వరకూ7.5 కిలోమీటర్లు మాజీ ఉప సభాపతి బుద్ధప్రసాద్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పాదయాత్ర చేపట్టారు. ముందుగా తెలుగు మహిళా నేతలు మండలికి హారతిచ్చి కొబ్బరికాయతో దిష్టి తీసి పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర అనంతరం బసవవానిపాలెం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ సముద్రపు కరకట్ట కోసం అప్పటి ఎంపీ మండలి వెంకట కష్ణారావు పార్లమెంటులో పోరాడి 1966లో కరకట్ట నిర్మించారని తెలిపారు. అప్పటి నుంచి అనేకసార్లు తాన హయాంలో, నీరు చెట్టు పేరుతో గత ప్రభుత్వ హయాంలో కరకట్టకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ళలో కరకట్టను నిర్లక్ష్యం చేయటంతో తీర ప్రాంత గ్రామాల ప్రజల ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, తెలుగు మహిళా నేతలు, టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూముల క్రయవిక్రయాలకు అవకాశం

- తీరిన గూడూరు గ్రామస్తుల చిరకాల వాంఛ

ప్రజాశక్తి గూడూరు : రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రత్యేక కషితో గూడూరు మండలం గూడూరు గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. కాగితాల మీద వరకు మాత్రమే తమ పేరు మీద ఉన్న భూముల క్రయవిక్రయాలకు నోచుకోకుండా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గూడూరు గ్రామ ప్రజల మనోవేదకు బుధవారం తో తెరపడింది. గూడూరు మండలం గూడూరు గ్రామంలో 261 ఎకరాలు నివాస స్థలాలైన భూమి సాంకేతిక తప్పిదాల కారణంగా వక్ఫ్ బోర్డ్ పరిధిలోకి వెళ్లడం జరిగింది.వక్ఫ్ బోర్డు పరిధిలో ఉండటం వల్ల ఆ భూముల పైన అన్ని హక్కులు కలిగి ఉన్నప్పటికీ, ఆయా యజమానులకు భూముల క్రయ విక్రయాలకు లేదా వారి కుటుంబాల్లో వివాహాలు జరిగినప్పుడు కట్నకానుకల కింద బదలాయించడానికి కుదరక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంత్రి జోగి రమేష్ దష్టికి తీసుకురాగా వెంటనే ఆయన అటు వక్ఫ్ బోర్డులోని ఉన్నతాధికారులను కలుసుకొని వివరించడమే కాకుండా ముఖ్యమంత్రి కార్యాలయం దష్టికి సమస్య తీవ్రతను తీసుకువెళ్లారు. జోగి రమేష్ అభ్యర్థనను వెంటనే పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి కార్యాలయం బుధవారం ఆ 261 ఎకరాల భూమిని వక్ఫ్ బోర్డు అధీనం నుంచి విముక్తి చేస్తూ జీ.ఓ నంబర్ అర్.టీ 186 జిఒ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గూడూరు మండల ఎంపీపీ సంగా మధుసూదన రావు, జడ్పిటిసి వేముల సురేష్ బాబు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, రైల్వే బోర్డు డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, తదితరులు జోగి రమేష్ కతజ్ఞతలు తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : స్థానిక నగర పాలక సంస్థలో పనిచేస్తున్న ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు భద్రతా పరికరాలు, మాస్కులు, గ్లౌజుస్, బూట్లు, సబ్బులు, చెప్పులు, నూనెలు అందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కష్ణాజిల్లా అధ్యక్షులు బూర సుబ్రమణ్యం విన్నవించారు. సపాయి కర్మచారిస్ జాతీయ కమీషన్ సభ్యులు డాక్టర్ పిపి వావా మచిలీపట్నం సందర్శనలో భాగంగా జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికులకు క్యాజువల్ లీవ్స్ 15 అమలుకాని పరిస్థితి, మూడు ఏళ్ల నుండి యూనిఫామ్, భద్రతా పరికరాలు పెండింగ్లో ఉన్నాయని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులతో పని చేయించుకుని వేతనాలు చెల్లించని పరిస్థితి ఉందని, వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బందరులో మునిసిపాలిటీ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తూ 2019 నుంచి 2023 మధ్య కాలంలో ఏడుగురు కార్మికులు మరణిం చారని, పీఎఫ్ కు సంబం ధించిన సెటిల్మెంట్లు, నామినీలకు అందాల్సిన పెన్షన్ అందటం లేదని, చనిపోయిన కార్మికుల పిల్లలకు ఉద్యోగం, పనిచేస్తున్న కాలంలో వేతనాలు, మహిళా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ప్రకారం సంవత్సరంలో 20 క్యాజువల్ లీవ్స్ వెంటనే అమలు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కష్ణా జిల్లా అధ్యక్షులు ధనాల సత్యనారాయణ, కార్యదర్శి ధనికొండ నాగమ ల్లేశ్వం రావు, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జై రావు, కెవిపిఎస్ కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు కె శర్మ పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు

ప్రశంసాపత్రాలు అందుకున్న పోలీసులు

ప్రశంసాపత్రం అందుకుంటున్న కళాశాల ప్రిన్సిపాల్ ఉమారాణి

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న పలువురు అధికారులు ప్రశంసాపత్రాలు అందు కున్నారు. మంగళవారం మచిలీపట్నంలోని జిల్లా హెడ్ క్వార్టర్స్ లో జరిగిన పెరేడ్ లో అవనగడ్డ డి.ఎస్.పి మురళీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాన్, నాగాయలంక ఎస్సై సుబ్రమణ్యం, కోడూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పాండులు ప్రశంస పత్రాలు అందుకోగా వారికి పోలీస్ సిబ్బంది హదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అత్యుత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ పి రాజబాబు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉమారాణిని ఎన్సిసి లెఫ్టినెంట్ డాక్టర్ సిహెచ్ నాగరాజు, కళాశాల అధ్యాపకులు అభినం దనలు తెలిపారు.

టిడిపి 'మహాశక్తి'పై ప్రచారం

ప్రజాశక్తి.. హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : రాష్ట్రం అభివద్ధి చెందాలన్నా, భావి తరాల భవిష్యత్తు బాగుపడాలన్నా చంద్రబాబునే ముఖ్యమంత్రి అవ్వాలని తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణి అన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం లోని బాపులపాడు మండలం, పెరికీడులో తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నాల్గోవ రోజు ఇంటింటికి మహాశక్తి రథయాత్ర కార్యక్రమంలో భాగంగా కళ్యాణి ఇంటింటికి తిరిగి టీడీపీ మినిమెనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన "మహాశక్తి" హామీలను తెలుగు మహిళలు వివరించారు. ఈ మహాశక్తి కార్యక్రమంలో పెరికీడు గ్రామ టీడీపీ అధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు, బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, కష్ణా జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి వడ్డీల్లి లక్ష్మీ పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం, తరిగొప్పల గ్రామం, దళితవాడకు చెందిన పైడిముక్కల.లావణ్య అనుమానాస్పద స్థితిలో మతి చెందినట్లు ఉంగుటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమెకు సుమారు ఆరు సంవత్సరాల క్రితం సుధీర్ తో వివాహమైనట్లు తెలిపారు. వీరు ఇరువురికి ఒక పాప, ఇద్దరు కుమారులు ఉన్నారు. లావణ్య గహిణిగా ఇంటి వద్ద ఉంటుండగా, సుధీర్ తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సుధీర్ మద్యానికి బానిసై తాగి వచ్చినప్పుడల్లా భార్య లావణ్యతో తరచూ గొడవ పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. సదర విషయమై మనస్తాపం చెందిన లావణ్య ఈనెల 15వ తేదీన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని చనిపోయిందని పోలీసులు తెలిపారు. పెనమలూరు మండలం పోరంకి గ్రామంలో నివాసం ఉంటున్న లావణ్య తల్లి అయిన అన్నిపాక. నాగరాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉంగుటూరు ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రులకు పరామర్శ

ప్రజాశక్తి-ఉయ్యూరు : కాటూరుకు చెందిన మండల తెలుగుయువత అధ్యక్షుడు కోడె హరీశ్ తండ్రి పూర్ణచంద్ర రావును పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ బుధవారం పరామర్శించారు. పూర్ణచంద్రరావు కాలికి ఇటీవల గాయమై హాస్పిటల్ చికిత్స పొంది తిరిగి రాగా పార్టీ నాయకులతో కలసి ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్యం గురించి తెలుసు కున్నారు. గ్రామంలో పార్టీ పరిస్థితులు, వ్యవసాయ పనులగురించి స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫణికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటనారాయణ, రాఘవేంద్రరావు, యుగబాబు తదితరులు రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

అయినంపూడిలో

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాలలో కరెంటు, తాగునీటి సమస్యలు, పరిశుభ్రత వంటి విషయాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని అయినం పూడి గ్రామంలో గడపగడప కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజ్యలక్ష్మి, మండల హౌసింగ్ ఏవి భవాని ప్రసాద్, జడ్పిటిసి ఏనుగు వెంకట రమణ కుమారి , గ్రామ కార్యదర్శి విజయదుర్గ, అయినంపూడి గ్రామ సర్పంచ్ ఏనుగ బేబీ, పౌనముక్కల మండల ఉపాధ్యక్షులు కొనమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య వైయస్సార్ పార్టీ నాయకులు బొల్లా సాంబశివరావు, పాతూరి చంద్రపాల్, కొడాలి రాంబాబు, మర్రి దుర్గారావు, మారపాక మహేశ్వరరావు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు, మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి- ఉయ్యూరు : విద్యనభ్యసించిన పాఠశాలకు తోచిన విధంగా ఉపయోగ పడాలన్న లక్ష్యంతో కడవకొల్లులో మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు 1989-1999 సంవత్సర 7వ తరగ తి విద్యార్థుల బందం వెయ్యి లీటర్ల సామర్థ్యంగల ప్లాస్టిక్ వాటర్ ట్యాంకు, మైక్ సిస్టమ్ బుధవారం అందజేశారు. పాఠశాలలో చదువుకుని ప్రయోజకులమైన మేము ఏదో విదంగా తోడ్పడాలన్న ఉద్దేశంతో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తు న్న వారి ఉపయో గార్థం రూ.27 వేల విలువచేసే వాటర్యాంకు, మైక్సెట్ అందజే శామని పూర్వ విద్యార్థులు సింగంశెట్టి అనిల్కుమార్, గంగాధరరావు, శివరామకష్ణ, లక్ష్మీ కాంత్ తెలిపారు.

విద్యార్థులు ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి : జెవివి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం
కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక 17వ మహాసభ స్థానిక క్రాంతి హైస్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మహబాష అధ్యక్షత వహించగా జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాన్నారు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. శాస్త్రవేత్తల జీవితాన్ని అధ్యయనం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య ప్రజల్లో శాస్త్ర విజ్ఞానం ప్రచారం చేయటం శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుటకు ప్రజలను చైతన్యం చేసేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. అనంతరం జెవివి కొండపల్లి ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దేవినేని జోనికుమారి, డాక్టర్ ఎం.సీతారామారావు, ఎస్ మహబాష, అధ్యక్షులుగా సంపసాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె సర్దార్ సాహెబ్, కోశాధికారిగా చేతన్ మురళీతో పాటు మరో 13 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర జెవివి ప్రధాన కార్యదర్శి పి.మురళీమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పి.కామేశ్వరరావు, వెలగా శ్రీనివాస్, కొండపల్లి అధ్యక్షులు ఎస్కే సర్దార్ సాహెబ్, వెనిగళ్ల అమ్మాజీ, యలమందయ్య మస్తాన్ వలీ పాల్గొన్నారు.

ఎన్నికైన జెవిపి నూతన కార్యవర్గం

అధికారులకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందుకున్న అధికారులను బుధవారం నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ సన్మానించారు. నందిగామ ఆర్.డి.వో ఎ.రవీంద్రరావు, నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరామ్, మున్సిపల్ ఎఇ ఫణి శ్రీనివాసరావు, నందిగామ సిఐ హనీష్‌లను సత్కరించి, అభినందనలు తెలిపారు. నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావును నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు, ఎజిపి మట్ట ప్రసాద్, బొందలపాటి రామకృష్ణ, ఈశ్వరప్రగడ రంగారావు, మన్నెం నారాయణరావు, జిల్లేపల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి-భవానీపురం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 19వ తేదీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా విజయవంతం చేయాలని టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్, రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ కోరారు. బుధవారం 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య ఆధ్వర్యంలో భవానీపురంలో గట్టు వెనుక ప్రాంతాలైన 39, 40, 41, 42, 43, 44, 45 డివిజన్లకు చెందిన అధ్యక్షులు, కార్యదర్శులతో యువగళం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మూడు రోజుల పాటు సాగే యాత్ర మొదటి రోజు ప్రకాశం బ్యారేజీ మీదుగా పశ్చిమ నియోజకవర్గంలోకి చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, బూర కనకరావు, జిల్లా అధికార ప్రతినిధి బేవర సాయి సుధాకర్, డివిజన్ అధ్యక్షులు శివశర్మ, దూది బ్రహ్మయ్య, షేక్ సుభాని, సురభి బాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బేగ్

లోకేష్ యాత్రకు బందోబస్తు కల్పించండి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎన్టీఆర్ జిల్లాలో ఈ నెల 19, 20 తేదీల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు బందోబస్తు కల్పించాలని టిడిపి నాయకులు బుధవారం పోలీస్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, కొనకళ్ల నారాయణరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కొల్లు రవీంద్ర, బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల హయాంలోనే విజయవాడ అభివృద్ధి : సిపిఐ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరాన్ని సమగ్ర అభివద్ధి చేసింది కమ్యూనిస్టులేనని, ఈ విషయం ప్రభుత్వ సలహాదారు అయిన సజ్జల రామకష్ణారెడ్డికి ఏం తెలుసని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మండిపడ్డారు. కమ్యూనిస్టుల పాలనలోనే నగరం అభివద్ధి చెందిందని, ఈ విషయం గురించి కనీస అవగాహన లేకుండా, వాస్తవాలను, చరిత్రను వక్రీకరించి సజ్జల రామకష్ణారెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే సజ్జల చేసిన వ్యాఖ్యలకు వెలంపల్లి శ్రీనివాసరావు బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీపీ రోడ్డు అసంపూర్తిగా ఉండగానే ఎమ్మెల్యే పుట్టిన రోజు అని హడావుడిగా ప్రారంభోత్సవం చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం ప్రత్యేక సంచికను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ఆవిష్కరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంచికను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఇంటర్వ్యూలు, ఆకర్షణీయమైన డిజైన్‌తో తీసుకొచ్చిన ప్రత్యేక సంచిక పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాశక్తి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిటీ ఇన్‌చార్జి చుక్కా శ్రీకాంత్, విలేకరులు వి.హరినారాయణరాజు, స్వామి, ఎడివిటి సిబ్బంది రమణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** నిజాలను నిర్భయంగా ప్రజలకు సమాచారం అందించడంలో ప్రజాశక్తి దినపత్రిక ముందంజలో ఉందని నందిగామ సిఐ కె.హనీష్ పేర్కొన్నారు. బుధవారం నందిగామ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం ప్రత్యేక సంచికను సిఐ కె.హనీష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్ఐ పండుదొర, ప్రజాశక్తి నందిగామ డివిజన్ ఇన్‌చార్జ్ ఎం.శ్రీనివాసరావు, నందిగామ డివిజన్ విలేకరి ఆకుల వెంకట నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

నందిగామలో ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిఐ హనీష్

ఏడో వార్డులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఏడో వార్డు ఆర్టీసీ కాలనీలో బుధవారం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, యామర్తి బోస్ యాదవ్, షేక్ సత్తార్, వేదులపూరి సైదా, ఇర్రి నరసింహారావు, గడ్డం రాంబాబు యాదవ్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కొత్రకూటి సైదులు, కటికల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని పదో వార్డులోని కమల థియేటర్ వెనుక ప్రాంతంలో డ్రైనేజ్ నిర్మాణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ సుమారు 3 లక్షల వ్యయంతో పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పటాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్ పాల్గొన్నారు.

వెలంపల్లి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా శ్రీనన్న దళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాల్లో ఏడో రోజు కేక్ కట్ చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీనన్న దళం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనన్న దళ సభ్యులు దుర్గా ప్రసాద్, ఏనుగుల లక్ష్మణరావు, దేవా, అప్పలరాజు, తణుకు శంకర్రావునాయుడు, సురాబత్తుల రాంబాబు, నక్క బాలాజీ, నాని, మనోజ్, రేవంత్, నందికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడొద్దు
సామినేని ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట
సిఎం జగన్ రాజ్యంలో రైతులకు ఎనాడూ అన్యాయం జరగదని, వారి సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల పోలంపల్లి మున్నేరు తువ్వ కాలువ వద్ద సుమారు 38 గండ్లు పడ్డాయని, దీనికి సంబంధించి రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు యుద్ధ ప్రాతిపాదికన మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మునేటి ఆయకట్టు పరిధిలో ఉన్న 26 వేల ఎకరాల రైతులు నిర్భయంతరంగా వరినాట్లు వేసుకోవచ్చని, పంట చేతికి వచ్చేంత వరకు సాగునీరు పుష్కలంగా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

'చలో విజయవాడ' పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 24న సిపిఐ చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని జిల్లా డిప్యూటీ సెక్రటరీ దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం సీపీఐ కార్యాలయంలో చలో విజయవాడకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్రాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అంటూ సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 17న విశాఖపట్టణం నుండి సెప్టెంబర్ 8 తిరుపతి వరకు బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. 24న ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంకు చేరుకొని రెడ్డిగూడెం, మైలవరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో బస్సు యాత్ర సాగుతుందని, సాయంత్రం విజయవాడలో బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, ఏఐటియుసి జిల్లా కన్వీనర్ పోతిపాక వెంకటేశ్వర్లు, యంగ్రపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రామిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు, సామినేని వీర ప్రకాష్‌రావు, పల్లికంటి అక్కులు, వెలిశాల రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శంకర్

ఆర్ట్ కాంటెస్ట్‌కు విశేష స్పందన

ఆర్ట్ కాంటెస్ట్‌లో పాల్గొన్న చిన్నారులు

ప్రజాశక్తి-విజయవాడ: మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను తెలియపరచి చిన్నారుల్లో దేశభక్తిని పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో టాట్వోర్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జయహోభారత్ ఆర్ట్ కాంటెస్ట్‌కి విశేష స్పందన లభించింది. దాదాపు 50 విద్యాసంస్థల నుంచి 600 మంది చిన్నారులు ఈ కాంటెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఛాయాగ్రాహకుడు తమ్మా శ్రీనివాసరెడ్డి, టాట్వోర్ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో పద్మలత, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం ప్రతినిధి తులసీరావు, ప్రముఖ కవి అనిల్ డ్యానీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ చిత్రకారులు యడవల్లి రామకృష్ణ, కూనపరెడ్డి నారాయణరావు, పంతంగి శ్రీనివాస్‌లను ఈ సందర్భంగా సత్కరించారు. ప్రముఖ చిత్రకారులు అరసవల్లి గిరిధర్, ఎస్.పి.మల్లిక్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సునీల్ కుమార్ అనుమకొండ కన్వీనర్‌గా వ్యవహరించగాస్ఫూర్తి శ్రీనివాస్ ఈవెంట్ మేనేజర్‌గా వ్యవహరించారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ టీం సభ్యులు కళాసాగర్ యెల్లపు, సుబ్బు ఆర్వీ, స్వాతి పూర్ణిమ, సుధారాణి, సంధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
గురువారం 17 ఆగస్టు 2023

సమస్యలు పరిష్కరించని కమిషన్లు ఎందుకు..?

- సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులను ప్రశ్నించిన కార్మికులు

సమస్యలు వివరిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కార్మికులు ఎదుర్కొం టున్న, లేవనెత్తిన సమస్యలను పరిష్కరించనప్పుడు కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశాలు పెట్టి ఉపయోగమేంటని పలువురు సఫాయి కర్మచారి కార్మికులు తమ ఆవేదనను కమిషన్ సభ్యుల ఎదుట ఏకరవు పెట్టారు. సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డాక్టర్ పి పి వావ, కమిషన్ సామాజిక సలహాదారు గిరింద్రనాథ్ తో కలసి బుధవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో జిల్లాలోని మచిలీపట్నం గుడివాడ, ఉయ్యూరు, పెడన పురపాలక సంఘాల లో పనిచేస్తున్న సఫాయి కర్మచారి కార్మికుల కు ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు,సదుపాయాల కల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ముక్తకంఠంతో కమిషన్ సభ్యుల ఎదుట వినిపించారు .సఫాయి కార్మికుల సంఘ నాయకురాలు బి.శ్రీదేవి మాట్లాడుతూ గతంలో విజయవాడ, గుంటూరులో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకు రావడం జరిగిందని అవి నేటికీ పరిష్కారం కాలేదన్నారు. సమ స్యల పరిష్కారం కానప్పుడు ఇటువంటి సమీక్ష సమావేశాలు ఎందుకు నిర్వహించడం.. దీనివల్ల కార్మికులకు ఉపయోగం ఏమిటని మన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కార్మికులందరిని ఆప్కాసులో చేర్చడం వల్ల తామంతా ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తున్నారని దీనివల్ల తాము అన్ని విధాల నష్టపోతున్నామన్నారు. సఫాయి కర్మచారి లేబర్ రాష్ట్ర వింగ్ జనరల్ సెక్రెటరీ ఎం ఎల్.నారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా కార్మికులుగా పనిచేస్తున్న నేటికీ ఉద్యోగ భద్రత లేదన్నారు. కనీస సెలవులు కూడా ఇవ్వడం లేదని ఆయన కమిషన్ సభ్యులు ఎదుట మొరపెట్టుకున్నారు. సి ఐ టి యు జిల్లా కోశాధికారి బి.సుబ్రమణ్యం మాట్లా డుతూ 2019 నుండి ఇప్పటివరకు మచిలీపట్నం పురపాలక సంఘంలో ఏడుగురు కార్మికులు చనిపో యారని వారికి ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. అలాగే ఆదివారం పూర్తి సెలవు దినంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో మహిళలు వేధింపులు గురవుతున్నారని కాబట్టి వేధింపులకు నిరోధక కమిటీని నియమించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై స్పందించిన కమిషన్ సభ్యులు డాక్టర్ వావ సమాధానమిస్తూ కార్మికులు లేవరెత్తిన సమస్యలు పై పరిష్కారంపై దృష్టి పెడతామని అలాగే కార్మికులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించేలా ఆదేశాలు ఇస్తాం అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కు , ఐడి కార్డ్ లు ఈఎస్ఐ, గ్రూప్ ఇన్సూరెన్స్ లాంటివి అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ కొడాలి శర్మ, ఆయా నగరపాలక సంస్థ,పురపాలక సంఘ కమిషనర్లు కార్మికులు పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు అడ్డాగా పాఠశాల

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలంలోని బాపులపాడు గ్రామ పంచాయితీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. సాయంత్రం స్కూల్ అయిపోయిన తరువాత స్కూల్ ఆవరణలో కొందరు యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ గంజాయి సిగరెట్టు మందు, స్త్రీలతో అసాంఘిక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెబు తున్నారు. యాజమాన్యం మరియు పోలీస్ ఉన్నత అధికారులు ఈ స్కూల్లో నైట్ వాచ్మెన్ గా కొంత జీతం వెచ్చిస్తూ మనిషిని నియమించారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా కొన్ని వేల రూపాయలు కేటాయించి నిధులు మంజురూ చేసిన సరైన ప్రహరీ గోడ నిర్మాణం లేకపోవడం ఇలాంటి కార్యక్రమాలకు అడ్డాగా కొనసాగుతుంది. దీనిపై చుట్టుప్రక్కల ప్రజలు స్కూల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాల పై ప్రధాన ఉపాధ్యాయుడు కి మరియు పోలీస్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడం యువకులు మత్తులో తమ ఇళ్లపై దాడి చేస్తారేమోనని భయబ్రాంతులకు గురవుతున్నరు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడాలి

పామర్రు: భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడాలని కోరుతూ పామర్రు మండలం కృష్ణాజిల్లా భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో వేము పెదబాబు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. టిడిపి, జనసేన, కాంగ్రెస్, నాయకులు మరియు వివిధ కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు హాజరై మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే 32 రకాల వృత్తి కార్మికుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ఆపివేసి గత ప్రభుత్వంలో శాంక్షన్ అయినటువంటి నిధులు కోట్ల రూపాయలు ప్రభుత్వ అవసరాల కోసం వాడుకుంటోందన్నారు. కావున సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ నెల 21వ తారీఖున స్థానిక ఎమ్మెల్యేకు సమస్యలపై వినతిపత్రం సమర్పించాలని, వచ్చే నెల 1వ తేదీన మంత్రి జోగి రమేష్కు సామూహిక రాయబారం జరపాలని, ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మంతెన రామాంజ నేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ సుబ్బారావు, జనసేన నాయకులుచ రాపర్ల ఎంపిటిసి కూనపురెడ్డి సుబ్బారావు, వివిధ మండలాల బిల్డింగ్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పిఎసిఎస్ సాయం

ప్రజాశక్తి ఉయ్యూరు : రైతుల సేవలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయని ముదు నూరు సంఘం చైర్పర్సన్ పాలడుగు సత్య నారాయణ అన్నారు. సంఘ సభ్యుడు నార్ల వెంకటేశ్వరరావు ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు సంఘం నుంచి రూ. 10వేల ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సంఘం ద్వారా సభ్యులకు దీర్ఘ, స్వల్పకాలిక రుణాలు తక్కువ వడ్డీకి అందించడమే కా క, వారికి అవసరమైన ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరకు అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. సంఘానికి వచ్చిన లాభాలలో సభ్యులకు డివిడెండ్లు అందజేస్తున్నట్టు వివరించారు. సీఈవో తుమ్మల శ్రీనివాసరావు, దాసేరవి, బీసీ నాయకుడు కనుమూరి వెంకట గాంధీకిషోర్, మాగంటి వీరవెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలి : టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాట్లు, నారుమడులు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం రూ. 10వేలు నష్టపరిహారం తక్షణమే అందించాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా అచ్చంపాలెం గ్రామం వద్ద గుండేరు కరకట్టకు గండి పడి వందలాది ఎకరాల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అచ్చంపాలెం, కొడాలి, తెలుగు రావు పాలెం గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల నాట్లు దెబ్బతిని మరోసారి వ్యవసాయ పనులు ప్రారంభించడానికి వ్యయప్రయాసలకోరుస్తునట్టు ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చంపాలెం వద్ద గుండేరు కరకట్టను అధికారులు పటిష్ట పరచకపోవడంతో గ్రామ సర్పంచ్ గాజుల నాగ శ్రీనివాసరావు, తాను సొంతంగా నగదు వెచ్చించి కరకట్ట ప్రతిష్ట పరిచినట్లు తెలిపారు. టిడిపి నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే కరకట్టలు పటిష్ట పరచవలసిన అధికారులు, పాలకులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించటం కారణంగా రైతులు నష్టపోయారన్నారు. డ్రైన్లలో గుర్రపు డెక్క తొలగించకపోవటంతోనే మల్లాయి చిట్టూరు, పూషడం, యండకుదురు గ్రామాల్లో నారుమడులు నీట మునిగినట్లు తెలిపారు. కనీసం అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు అన్నారు. ఘంటసాల గ్రామ ఉపసర్పంచ్ అయినపూడి భానుప్రకాష్ మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీటి సంఘాల ద్వారా కరకట్టలను, డ్రైన్లను నిరంతరం పర్యవేక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేవారమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో డ్రైన్లు, కరకట్టలు మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు కానరాలేదన్నారు. నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ వీరభద్రరావు, సూరపనేని శివరాం ప్రసాద్, దండమూడి శివ నాగేశ్వరరావు, మొవ్వ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోడూరు పిహెచ్సిలో 24 గంటల వైద్య సేవలు : ఎంఎల్ఎ

సేవలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటలు సర్వీసును అవనిగడ్డ నియోజకవర్గం శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ఇకమీదట కోడూరు మండలంలో వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని పాము కాటు, కుక్కకా టులకు గతంలో అర్ధరాత్రి సమయాల్లో అవనిగడ్డ రావాల్సి వచ్చేదని ఇకమీదట కోడూరు మండల ప్రజలకు ఆ ఇబ్బంది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మౌనిక, ఎస్సై రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడి హేయం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రకాశం జిల్లా, దర్శి మండలంలో దళిత మహిళపై దాడి చేసిన సంఘటన చాలా హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత మహిళను వివస్త్రను చేసి కళ్ళలో కారం కొట్టి, కాళ్ళు, చేతులు కట్టేసి హింసించడం మానవహక్కుల ఉల్లంఘన అవుతుందన్నారు. దళితుల పట్ల ప్రవర్తించిన తీరుకు వారిని ఖఠనంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధితురాలికి న్యాయం చేయాలని, ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం రావలసిన ప్రభుత్వ సహాయం వెంటనే విడుదల చెయ్యాలన్నారు. ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో రోజు రోజుకీ దళితులపై దాడులు పెరిగటం చాలా బాధాకరమని, దళితులు, గిరిజనులు, మహిళలు ప్రభుత్వానికి కచ్చితంగా గుణపాఠం చెప్పే రోజు వస్తుందని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గుర్తు చేశారు.

పులిగడ్డ అక్విడెక్ట్ పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులి గడ్డ అక్విడెక్ట్ మరమ్మతుల పనుల కోసం రూ. 54 లక్షలు నిధులు మంజూరైనా పనులు నిర్వహిం చనందునే ఆరోపణ చేస్తున్నట్లు మాజీ ఉపసభాపతి మండలి వద్ద ప్రసాద్ తెలిపారు. బుధవారం మరోసారి ఆక్విడెక్టును పాత్రికేయులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెనలో దెబ్బతిన్న ప్రాంతాలను విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్ బాబు ఏప్రిల్ నెలలోనే పనులు జరిగాయని చెప్పారని, అయితే పనులు చేయకుండా బిల్లును తీసుకున్నారన్న ఆరోపణ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆత్మ విమర్శ చేసుకొని జరిగిన తప్పుకు ఒప్పుకొని హుందాగా వ్యవహరించాలని కోరారు. రైతును బతికించడం కోసం ఆలోచిస్తే మంచిదని, పోరుబాట పట్టకపోతే అక్రిడెక్ట్ ను రక్షించుకోలేమని 25న చేపట్టే సామూహిక సత్యాగ్రహంలో అందరూ పాల్గొనాలని బుద్ధ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బం డే రాఘవ పాల్గొన్నారు.


దెబ్బతిన్న అక్విడెక్ట్ చాంబర్లను చూపిస్తున్న బుద్ధ ప్రసాద్

రైతన్నకు వారబందీ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగింది. ఈక్రమంలోనే పులిచింతల నీటిని పొదుపుగా వాడాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. అయితే పట్టిసీమ ఎత్తిపోతల పథకం 24 పంపుల ద్వారా 9 లక్షల క్యూసెక్కుల వరకు తోడే అవకాశం ఉంది. కానీ గత నాలుగేళ్లలో నిర్వహణ లేకపోవడంతో 14 పంపులు మాత్రమే పనిచేస్తున్నాయి. తరచూ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీంతో 4,650 క్యూసెక్కుల నీరు మాత్రమే పట్టిసీమ నుంచి అందుతోంది. నీటి ఎద్దడి పెరగడానికి ఇదీ ఒక కారణంగా చెబుతున్నారు. పంటలను కాపాడే దిశగా చర్యలు టి.జె.హెచ్.ప్రసాద్‌బాబు, ఎస్ఇ, విజయవాడ కృష్ణాడెల్టా పరిధిలో పంటలను పరిరక్షించుకునేందుకు ఇటీవల ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. సాగునీటిని పొదుపుగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

డాక్టర్ కొంగర దేవదాస్ అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ప్రజా వైద్యులు కొంగర దేవదాస్ అంత్యక్రియులు బుధవారం రామలింగేశ్వరనగర్‌లోని స్వర్ణపురిలో జరిగాయి. అంతకుముందు సూర్యారావుపేటలోని దేవదాస్ ఇంటి వద్ద పలువురు ఆయన భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, పలువురు ప్రముఖులు, వైద్యులు సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం సూర్యారావుపేట నుండి బెంజిసర్కిల్, పటమట మీదుగా రామలింగేశ్వర నగర్ వరకు అంతిమయాత్ర జరిగింది. స్వర్గపురిలో అంత్యక్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 26న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నగరం నడి బొడ్డున ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇది దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రతిరోజూ దాదాపు 500 మందికిపైగా కార్మికులు ఈ పనుల్లో పూర్తిగా నిమగ్నమయ్యారన్నారు. సుమారు రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న విగ్రహ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. విగ్రహానికి రంగులతో తుది మెరుగులు దిద్దాల్సి ఉందన్నారు. విగ్రహం కింది భాగంలో నాగులు ఎసి హాళ్లు నిర్మిస్తున్నామని, ఒక హాల్‌లో అంబేద్కర్ జీవిత చరిత్రకు చెందిన చిత్రాలను ప్రదర్శించేలా మినీ థియేటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, మిగిలిన మూడు హాళ్లలో అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను, వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం స్మృతి వనం పనులను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తున్నారన్నారు. డిజిటల్ మ్యూజియం, మినీ థియేటర్ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయని చెప్పారు. లైటింగ్, గ్రానైట్, పాత్ వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ పనులు, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ సుందరీకరణ తదితర పనులను మరింత వేగవంతం చేసి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విగ్రహ నిర్మాణ పనుల పరిశీలనలో ఎపిఐఐసి చీఫ్ ఇంజినీర్ నరసింహారావు, జోనల్ మేనేజర్ సీతారాం, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ పి.వాసుదేవరావు, ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కష్ణమోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

కేశినేని బ్రదర్స్ మధ్య సఖ్యత కుదిరేనా ?

చంద్రబాబుతో కలిసి తిరుగుతున్నారని, సమావేశాలకు వెళ తున్నారని నాని శిబిరం నేతలు చెబుతున్నారు. మరోవైపు నాని ఎంపి అయినంత మాత్రాన లాభమేమిటని, విపక్షాలతో సన్నిహితంగా ఉంటూ తన సొంత పార్టీ నేతలను పలు సందర్భాల్లో తూలనాడుతూ, చివరకు పార్టీ అధినేతను సైతం కరివేపాకులా తీసివేస్తూ మాట్లాడటం ఎంత వరకు సమంజసమని చిన్ని గ్రూపు నేతలు ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని చిన్నినే అవుతారని ఆయన శిబిరానికి చెందిన పలువురు ద్వితీయ శ్రేణి నేతలు బాహాటంగానే చెబుతున్నారు. నాని శిబిరంలో ఇక మిగిలింది ఆయనతోపాటు ఒకరిద్దరు నేతలు మాత్రమేనని, అందరూ చిన్ని వైపే ఉన్నారని, నియోజకవర్గాల వారీగా కూడా అత్యధిక మంది టిడిపి ఇచ్చార్జులు చిన్నికే మద్దతు పలుకుతున్నారని వారు వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయకపోగా, పార్టీ పతనానికి దారితీసే వైఖరిని అవలంభించడాన్ని అధినేత చంద్రబాబు ఉపేక్షించబోరని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు సీటు రాదేమోననే ఆలోచనతో ముందుగానే అధికార వైసిపి వైపు కేశినేని నాని చూపులు ఉన్నాయని, ఇప్పటికే ఆపార్టీ నేతలతో టచ్‌లో ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయని చిన్ని గ్రూపు నేతలు చెబుతున్నారు. ఏది ఏమైనా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కేశినేని బ్రదర్స్ మధ్య నెలకొన్న విభేదాలు లోకేష్ పాదయాత్రపై ఎంత వరకు ప్రభావం చూపుతాయోనని ఆపార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో లోకేష్ వీరిద్దరి మధ్య ఉన్న వైర్యాని ఎంత వరకు పరిష్కరిస్తారో వేచిచూడాల్సిందే.

నాని వర్సెస్ బుద్దా

కార్పొరేటర్ అభ్యర్థి ఎంపిక విషయంలో ఎంపి కేశినేని, బుద్దా వెంకన్న మధ్య తలెత్తిన విభేదాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అంతేగాక కేశినేని నాని కుమార్తె శ్వేతను పార్టీ అధినాయకత్వం మేయర్ అభ్యర్థిగా ఖరారు చేసిందని ప్రచారం జరగగా, బుద్దా వెంకన్న అనుయాయులు ఆ ప్రచారాన్ని ఖండిస్తూ వచ్చారు. దీంతో కొన్ని రోజులపాటు నాని, వెంకన్న గ్రూపుల మధ్య మాటల యుద్ధం సాగింది. వారి మధ్య వివాదం చోటుచేసుకోవడమే కాకుండా బహిరంగ వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, విమర్శలకు దిగారు. ఈ వ్యవహారం టిడిపి అధినేత చంద్రబాబుకు పెద్ద తలనొప్పిగా తయారైంది. ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు.. నేతల పరస్పర విమర్శలతో పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరికలు కూడా చేశారు. అధినేత హెచ్చరికలతో ఇద్దరు నేతలూ ఇప్పటి వరకు సైలెంట్ అయ్యారు. అయితే నివురుగప్పిన నిప్పులా ఉన్న విభేదాలు నారా లోకేష్ పాదయాత్ర సమయంలో తెరపైకి వస్తున్నాయి. ఆ పార్టీ సీనియర్ నేతలు నాగుల్ మీరా, బోండా ఉమ, దేవినేని ఉమా, జలీల్‌ఖాన్ తదితరుల మధ్య కూడా దూరం పెరిగిపోయింది. అయితే వీరిని సమన్వయ పరిచి అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు అధినేత చంద్రబాబు పెద్దగా ప్రయత్నించలేదని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. మరోవైపు నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహణ బాధ్యతను కేశినేని శివనాథ్ (చిన్ని)కి అప్పగించినట్లు తెలిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడు రోజులపాటు సాగే యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు చిన్ని ఇప్పటికే రంగంలోకి దిగినట్లు సమాచారం.

గన్నవరం గరం..గరం...

• 21న లోకేష్ పాదయాత్ర నేపథ్యంలో అనూహ్య పరిణామాలు

• వైసిపికి యార్లగడ్డ గుడ్‌బై ? • చంద్రబాబును కలిసిన దాసరి

'యువగళం' పేరుతో మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఉమ్మడి కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తున్న తరుణంలో ఆ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. వైసిపి నేతగా ఉన్న యార్లగడ్డ వెంకట్రావు ఆ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరతారని ఒకవైపు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అనూహ్యంగా టిడిపి మాజీ ఎంఎల్ఎ దాసరి బాలవర్ధనరావు తెరపైకి రావడం హాట్‌టాపిక్‌గా మారింది. దాసరి బాలవర్ధనరావు బుధవారం టిడిపి అధినేత చంద్రబాబును కలవడం నియోజకవర్గ రాజకీయాల్లో కీలకంగా మారింది. వారి కలయిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. లోకేష్ పాదయాత్రలో భాగంగా ఈనెల 21న గన్నవరంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని టిడిపి నేతలు చెబుతున్న తరుణంలో పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి.

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గ వైసిపి నాయకులు యార్లగడ్డ వెంకట్రావు వైసిపికి దూరం కావచ్చనే ప్రచారం జరుగుతోంది. గన్నవరం సీటు తనకు ఇవ్వాలని కార్యకర్తల సాక్షిగా సిఎం జగన్మోహన్ రెడ్డిని ఆయన అభ్యర్థించిన సంగతి తెలిసిందే. తన భవిష్యత్తుపై సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈమాట చెప్పిన 24 గంటలకు సిఎం రాజకీయ సలహాదారు సజ్జల రామకష్ణారెడ్డి స్పందించారు. ఇష్టం లేనివారు పార్టీ నుంచి వెళ్లిపోవచ్చని, గెలుపు గుర్రాలకే సీఎం జగన్ సీట్లు ఇస్తారని చెప్పడం గమనార్హం. పార్టీలో సీటు ఆశించడం సహజమని, అయితే అందరికీ సీటు ఇవ్వడం సాధ్యంకాదనే విషయం వారికీ తెలుసునని పేర్కొన్నారు. సీటు రాని వారికి తర్వాత పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఈక్రమంలో యార్లగడ్డకు గన్నవరం వైసిపి సీటు రాదనే విషయం స్పష్టమైంది. ఇక యార్లగడ్డకు టిడిపినే దిక్కని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. టిడిపిలో చేరేందుకు నారా లోకేష్ యుగళగీతం పాదయాత్రను ఆయన వేదికగా చేసుకుంటారని చెబుతున్నారు. అయితే ఆయనను అభిమానించే నాయకులు మాత్రం ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే గెలుస్తామని చెబుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో యార్లగడ్డ ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

గత సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావు టిడిపి అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ చేతిలో ఓడిపోయారు. దీంతో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న యార్లగడ్డకు వైసిపి అధిష్టానం కష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవి కట్టబెట్టింది. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గన్నవరం ఎంఎల్ఎ వంశీ మోహన్ వైసిపికి దగ్గరయ్యారు. దీంతో నియోజకవర్గ బాధ్యతలను టిడిపి నుండి వచ్చిన వంశీకి అధిష్టానం కట్టబెట్టింది. వైసిపి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో జిల్లాకు చెందిన అప్పటి మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) వచ్చే ఎన్నికల్లో వైసిపి టికెట్ వంశీకేనని ప్రకటించారు. అప్పటి నుండి యార్లగడ్డ రాజకీయాలకు కొంత దూరంగా ఉన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై పలు దఫాలు తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో అధిష్టానంతో చర్చలు జరిపారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో యార్లగడ్డ ఇటీవల తన అనుచరులతో గన్నవరంలో ఆత్మీయ సమావేశం నిర్వహించడంతో ఒక్కసారిగా అక్కడి రాజకీయాలు వేడెక్కాయి. తన మద్దతుదారులతో చర్చించి తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని చెప్పారు. కానీ ఆ సమావేశంలో యార్లగడ్డ తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. గన్నవరం రాజకీయ ముఖచిత్రంలో స్వతంత్ర అభ్యర్థులు గెలిసిన చరిత్ర ఉంది. దీనిని దష్టిలో ఉంచుకుని వైసిపి టికెట్ రాకపోతే యార్లగడ్డ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతారని ప్రచారం జరుగుతోంది.

లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక ?

టిడిపి టీడీపీ యువనేత నారా లోకేశ్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర ఈనెల 19వ తేదీన ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించనుంది. 20వ తేదీ వరకు నగరంలోని పశ్చిమ, మధ్య, తూర్పు, పెనమలూరు నియోజకవర్గాల్లో పాదయాత్ర సాగుతుంది. అనంతరం 21న ఈ పాదయాత్ర గన్నవరం నియోజకవర్గంలో ప్రవేశిస్తుంది. ఈ నేపథ్యంలో యార్లగడ్డ వెంకట్రావు తన మద్దతుదారులతో కలిసి టిడిపిలో చేరే అవకాశాలు ఉన్నాయని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏం జరుగుతుందో వేచి చూడాలి.

చంద్రబాబుతో దాసరి భేటీ

దాసరి బాలవర్ధనరావు బుధవారం టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు. రాజమండ్రి పర్యటనలో ఉన్న చంద్రబాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారని చెబుతున్నారు. అయితే చాలాకాలంగా టిడిపికి దూరంగా ఉంటున్న దాసరి ఆకస్మికంగా టిడిపి అధినేతను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. యువగళం పాదయాత్రలో భాగంగా ఈనెల 21న నారా లోకేష్ గన్నవరంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో దాసరి ఆకస్మికంగా చంద్రబాబు వద్దకు వెళ్లడం వెనుక ఆంతర్యం తెలియాల్సి ఉంది. ఆయన గన్నవరం టిడిపి టికెట్‌ను ఆశిస్తున్నారా అన్న సందేహం పలువురిలో వ్యక్తమవుతోంది.



చంద్రబాబుతో మాట్లాడుతున్న దాసరి బాలవర్ధనరావు

IN THE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.516/2016 in I.A.No.482/2022

Between:
Koneru Padmavathi, Rep. by her G.P.A.
G. Lakshmi Kumar ... Petitioner / Plaintiff

AND

Adusumalli Venkata Sesha Sai Aparna & Others
.... Respondent / Defendent

Defendent No.8 / Respondent No.8:
Kanakamedal Koteswara Rao, S/o. Late Ramarao.

Defendent No.9 / Respondent No.9:
Kanakamedala Radha Devi, D/o. Ramarao
D.No.59-12-5, 1st Lane, Benzcircle, Gayathri Nagar, Vijayawada.

పై నెంబరు దావాను వాది/పిటీషనర్, ప్రతివాదులు/ రెస్పాండెంట్ల తల్లిగారి పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు ప్రతివాదుల తల్లిగారు మరణించినందున వారలను వారసులుగా చేర్పించియున్నందున సదరు దావాలో ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరు నిమిత్తం ది.21-08-2023న వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30ని.లకు ప్రతివాదులు గానీ, వారి తరపున అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేనియెడల దావా మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Bellapu Satyanarayana
K.Venkateswararao
Advocates, Vijayawada

IN THE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.516/2016 in I.A.No.483/2022

Between:
Koneru Padmavathi, Rep. by her G.P.A.
G. Lakshmi Kumar ... Petitioner / Plaintiff

AND

Adusumalli Venkata Sesha Sai Aparna & Others
.... Respondent / Defendent

Defendent No.8 / Respondent No.8:
Kanakamedal Koteswara Rao, S/o. Late Ramarao.

Defendent No.9 / Respondent No.9:
Kanakamedala Radha Devi, D/o. Ramarao
D.No.59-12-5, 1st Lane, Benzcircle, Gayathri Nagar, Vijayawada.

పై నెంబరు దావాను వాది/పిటీషనర్, ప్రతివాదులు/ రెస్పాండెంట్ల తల్లిగారి పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు ప్రతివాదుల తల్లిగారు మరణించినందున వారలను వారసులుగా చేర్పించియున్నందున సదరు దావాలో ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరు నిమిత్తం ది.21-08-2023న వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30ని.లకు ప్రతివాదులు గానీ, వారి తరపున అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేనియెడల దావా మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Bellapu Satyanarayana
K.Venkateswararao
Advocates, Vijayawada

IN THE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.516/2016 in I.A.No.484/2022

Between:
Koneru Padmavathi, Rep. by her G.P.A.
G. Lakshmi Kumar ... Petitioner / Plaintiff

AND

Adusumalli Venkata Sesha Sai Aparna & Others
.... Respondent / Defendent

Defendent No.8 / Respondent No.8:
Kanakamedal Koteswara Rao, S/o. Late Ramarao.

Defendent No.9 / Respondent No.9:
Kanakamedala Radha Devi, D/o. Ramarao
D.No.59-12-5, 1st Lane, Benzcircle, Gayathri Nagar, Vijayawada.

పై నెంబరు దావాను వాది/పిటీషనర్, ప్రతివాదులు/ రెస్పాండెంట్ల తల్లిగారి పై దావాను దాఖలు చేసియున్నారు. సదరు ప్రతివాదుల తల్లిగారు మరణించినందున వారలను వారసులుగా చేర్పించియున్నందున సదరు దావాలో ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరు నిమిత్తం ది.21-08-2023న వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30ని.లకు ప్రతివాదులు గానీ, వారి తరపున అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను. లేనియెడల దావా మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

Bellapu Satyanarayana
K.Venkateswararao
Advocates, Vijayawada

ప్రభుత్వాసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు పెంచాలని,మాతా శిశు మరణాలను తగ్గించేందుకు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ఆరోగ్యశ్రీ సేవలు, మాతా శిశు మరణాలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేసి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు మరింత పెరగాలన్నారు. వైద్యవత్తి ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. గర్భవతులు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మాతా శిశు మరణాలు జరగకుండా నివారణ చర్యలు గట్టిగా చేపట్టాలన్నారు. ఇటీవల ఇద్దరూ గర్భవతులు ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్య పరీక్షలు చికిత్స పొందుతూ చివరి నిమిషంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మరణించడం జరిగిందన్నారు. ఇటువంటివి పునరావతం కాకుండా అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయాలని, ఎవరైనా గర్భవతులు అక్కడ చేరి ఉంటే ఆ ఆస్పత్రులలో హై రిస్క్ ప్రసవాలకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా అన్ని వసతులు, పరికరాలు ఉన్నాయా లేదా పరిశీలిం చాలన్నారు. అవి ఉంటేనే ప్రైవేట్ ఆస్పత్రులలో ఉండేలా చూడాలని లేకుంటే ప్రైవేట్ ఆసుపత్రులలో చేర్చుకో కుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిసిహెచ్ఎస్ మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ సూపర్డెంట్ పర్యవేక్షకులు డాక్టర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలి :కలెక్టర్

గర్భవతులు, బాలింతలు, శిశు ఆరోగ్య సంరక్షణ, కిషోర్ బాలికలు, మహిళల పరిరక్షణ కార్యక్రమాల పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఐసిడిఎస్ ద్వారా అమలయ్యే కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ గురించి బుధవారం

సమావేశంలోమాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గర్భవతులు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించి ఆరోగ్యవంతమైన సమాజం లక్ష్యంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం కింద గర్భవతులు, బాలింతలకు ఇటీవల టెక్ హోమ్ రేషన్ విధానం అమలు చేస్తున్న విషయం కలెక్టర్ గుర్తుచేసారు. సమావేశంలో "బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం, తస్మాత్ జాగ్రత్త" పోస్టర్లు స్టిక్కర్లను ఐసిడిఎస్ అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, సమగ్ర శిశు సంరక్షణ పథకం (ఐ సి పి ఎస్) డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ జాన్సన్, సిడిపివోలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి శివారు అడపా వారి పాలెం గ్రామానికి చెంది న పం డ ల లేని శివప్రసాద్ కుమారుడు కష్ణ కిషోర్ అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యను అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్య పథకం కింద రూ కోటి రూపాయలు మంజూరు చేయడంతో కతజ్ఞతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం అవనిగడ్డ లోని వైసీపీ కార్యాలయం వద్ద కష్ణ కిషోర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ కడవకొల్లు నరసింహారావు సమక్షంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో మోపిదేవి మండల వైసీపీ నాయకులు కోసూరి రామాంజనేయులు, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పధ్వీరాజ్, లింగం జగదీష్ కుమార్ పాల్గొన్నారు

పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని జిల్లా గ్రంధాలయంలో ఈ నెల 13,14 తేదీలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డిబేట్, క్విజ్ పోటీలలోని విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని ఎన్ కన్వెన్షన్ హాలులో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అప్పినేడి పోతురాజు సభ నిర్వహణ చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసారు బందరు చరిత్ర రచయిత మోహమ్మద్ సిలార్, రిటైర్డ్ హిస్టరీ అధ్యాపకులు సవరం వేంకటేశ్వరరావు, మోహమ్మద్ హాజీ బేగ్, చలమలశెట్టి సత్యనారాయణ, అర్వీటి సాఫ్ట్ టెక్ కంప్యూటర్ అధినేత గుజ్జు కిరణ్ లను సత్కరించారు. విద్యార్థులకు బహుమతులు, ఛాలెంజ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు విస్సంశెట్టి విజయ భాస్కర్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. దేశ భక్తి పాటలు, నత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్, తాత సాయిరాం, మీడియా విభాగం కాగిత సాంబశివరావు, కోన వెంకటేశ్వరమ్మ, నూర్జహాన్, అబ్బాస్, ఖైరున్నిసాబేగం, నుకల సత్యనారాయణ పాల్గొన్నారు.

లలితాదేవి చారిటబుల్ ట్రస్ట్కు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లలితా దేవి చారిటబుల్ ట్రస్ట్ సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు లభించింది. 77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా మంగళ వారం ఈ అవార్డును మచిలీపట్నంలో జాయింట్ కలెక్టర్ అపరాజీతా సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లలితాదేవి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, విశ్రాంత డిప్యూటీ తాసిల్దార్ ఎంవి కష్ణారావు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎంవీ కష్ణారావును పలువురు అభినందించారు.

మట్టి ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం లంకపల్లి పిఎసిఎస్ లో సభ్యురాలుగా ఉన్న రెడ్రోతు లక్ష్మి మృతి చెందాగా మట్టి ఖర్చుల నిమిత్తం పిఎసిఎస్ ద్వారా అందించిన రూ.10,000 నగదును చైర్ పర్సన్ గల్లా గిరీష్ మతురాలి కుమారుడు హరీష్ కు బుధవారం పీఏసిఎస్ ప్రాంగణంలో అందజేశారు. పిఎసిఎస్ కార్యదర్శి పామర్తి రాంబాబు, తాళ్లూరి హరీష్ ఉన్నారు.

శేషగిరిరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో మాజీ టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చప్పిడి కిషోర్ తండ్రి శేషగిరి రావు బుధవారం సంవత్సరిక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు నాగనబోయిన గాంధీ ,కార్యదర్శి మేడేపల్లి రవి ,గ్రామ సర్పంచ్ సమీరా కిషోర్ గుండపునేని శ్రీనివాసరావు (స్వామి) దగాని లెనిన్, గ్రామ నాయకులు బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు పొందిన చల్లపల్లి తహశీల్దార్ కె.గోపాలకష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్ణమోహన్ లను పూల మాలలు.. దుశ్శాలువాలతో ప్రజాప్రతినిధులు, గ్రామ రెవెన్యూ అధికారులు సర్వేయర్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నంగా సన్మానించారు.పాగోలు ఎంపీటీసీ మేకా సత్యనారాయణ ప్రసాద్(బంగారుబాబు), సర్పంచ్ లు యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, డొక్కు నాగేశ్వరరావు, గొరిపర్తి సురేష్ బాబు, తోట శ్రీనివాసరావు, సొసైటీ చైర్ పర్సన్ పేరం నాగిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ వేమూరి గోవర్ధన్, దాసరి హరిబాబు, అబ్దుల్ కమాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈక్రాప్తో రైతులకు మేలు

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు ఈ క్రాప్ చేయించుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని, ప్రతిఒక్క రైతు ఈక్రాఫ్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేష్రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గుర్రాల లంక పరిసర ప్రాంతాల్లో పొలాల్లో గురువారం ఈక్రాఫ్ట్ చేయ బడుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వినియోగించుకోవాలని కోరారు. అలాగే రైతు భరోసా కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతో రైతులకు ఇక్కట్లు: టిడిపి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ఎంఎల్ఏ కొడాలి బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని పాలకుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా పరిణమించిందని తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము మండిపడ్డారు. గుడివాడ వెనిగండ్ల రాము కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు నష్టపోలేదన్న ఎంఎల్ఏ వ్యాఖ్యలను ఖండించారు. చేతకాక పోతే మిన్నకుండాలని, అంతేగాని రైతులను హేళన చేస్తే సహించేది లేదని ఘాటుగా స్పందించారు. నియోజకవర్గంలో దాదాపుగా అన్ని గ్రామాలు ముంపునకు గురయ్యాయని రాము తెలిపారు. 70 ఏళ్ళలో ఇంత చిన్నపాటి వర్షాలకు పొలాలు నీటమునగటం చూడలేదన్నారు. వైసీపి అధికారంలోకి వచ్చిన తరువాత పంటకాలువలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వేసవిలో గుర్రపుడెక్క నివారణకు తీసుకోవలసిన చర్యలు కూడా శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో నందివాడ , గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ ప్రాంతాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-బంటుమిల్లి : బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తాపీ మేస్త్రీ బంటుమిల్లి మండల యూనియన్ 32వ మహాసభ నాగేశ్వరరావు పేట వంతెన దగ్గర గల యూనియన్ షెడ్లో బుధశారం జరిగింది. ఈ సభలో నూతనంగా అధ్యక్ష కార్యదర్శులు, 12 మందితో కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగల రాజు, అధ్యక్షులుగా కాగితా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వీరంకి శ్రీనివాసరావు, కార్యదర్శిగా మాజేటి శివ శ్రీనివాసరావు , సహాయ కార్యదర్శిగా గుత్తికొండ శ్రీనివాసరావు, క్యాషియర్ గా ఎర్రంశెట్టి బాబురావులను ఎన్నుకున్నారు.

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నిస్వార్ధ రాజకీయ నాయకునిగా ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలచిన గౌతులచ్చన్న నేటి తరానికి ఆదర్శ ప్రాయుడని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి పురస్కరించుకుని లచ్చన్న సేవాసమితి అధ్యక్షుడు కాగిత కొండ ఆధ్వర్యంలో బుధవారం లచ్చన్న చిత్రపటా నికి వడ్డే, జంపాన పూర్ణచంద్రరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టీడీ పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లచ్చన్న చిత్రపటానికి పలువురు నా యకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గుర్నాధరావు, యెనిగళ్ల కుటుంబరావు, జయదేవ్, కౌన్సిలర్ పలియాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొని లచ్చన్నకు నివాళులర్పించారు. **ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) :** విలువలతో కూడిన రాజకీయ ప్రస్థానం సర్దార్ గౌతు లచ్చన్నది అని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొనియాడారు. గౌతు లచ్చన్న గారి 115 వ జయంతి సందర్భంగా కష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో పార్టీ లకు ,కులాలకు అతీతంగా స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద లచ్చన్న కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ,ఉమ్మడి కష్ణా జిల్లా జనసేన అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు బండ్రెడ్డి రామకష్ణ, మచిలీపట్టణం ప్రముఖులు డాక్టర్ ధనవంతాచారి ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ , చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు , జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ,మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వర రావు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు , టౌన్ అధ్యక్షులు ఇలియాస్ పాషా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి గౌతు లచ్చన్న ఆశయ సాధన కమిటీ అధ్యక్షులు బెజవాడ నాగరాజు గారి అధ్యక్షతన అఖిల పక్ష నాయకుల సమక్షంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న గారి చిత్రపటం కి పూలమాలలు వేసి ఘననివాళ్లు అర్పించి లచ్చన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లి, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు కట్టా హేమ సుందరరావు, పంచల నరసింహారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కష్ణా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత శంకర సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గౌత లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో బుధవారం నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ లచ్చన్న చిత్రపటానికి పూల దండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ గౌరవం పొందిన నాయకులు లచ్చన్న అని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్లారని ప్రజా నాయకునిగా ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఉద్యమాల నిప్పుకణిక సర్ధార్ గౌతు లచ్చన్న అని తెలుగు దేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. సర్ధార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని బుధవారం శొంఠి ధర్మారావు చౌక్ నందు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ప్రారంభించారు. 17వ వార్డు గౌడ సంఘం నాయకులు శొంఠి కోటయ్య, శొంఠి రామమోహనరావు, మోదుగుమూడి పవన్ , ఉయ్యూరు మాధవరావు, మురాల బాలాజీ పాల్గొన్నారు.

అలరించిన కళారూపాలు

ప్రజాశక్తి-సింగ్‌నగర్: డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, కెవిపిఎస్, పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అజిత్ సింగ్ నగర్ పరిధిలోని 62, 63 డివిజన్లలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కళారూపాల ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లలు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబురావు మాట్లాడుతూ ఎంతో స్వాతంత్ర ఫలాలు ప్రతిఒక్కరికీ దక్కాలన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తవుతున్నా మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. కులాలు, మతాలు పేరుతో ప్రజలచిచ్చు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, బి.రమణారావు, కె.దుర్గారావు, జి ఝాన్సీ, సిహెచ్ శ్రీనివాస్, ఎస్.కె నిజాముద్దీన్, పి సాంబిరెడ్డి, బి అమ్ములు, బి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

24న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-నందిగామ: మెగా జాబ్ మేళా ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామ కెవిఆర్ కళాశాలలో నిర్వహించే జాబ్‌మేళాను యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో పలు ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు వస్తున్నాయని చెప్పారు. ఇతర వివరాలకు 8919951682, 9014943757, 9502757755 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

సబ్ ట్రెజరీ అధికారికి యుటిఎఫ్ సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఉప ఖజానా అధికారి

కాకాని నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా ఉత్తమ ఉప ఖజానాధికారిగా అవార్డు తీసుకున్న సందర్భంగా బుధవారం నందిగామలోని ఉప ఖజానాధికారి కార్యాలయంలో యుటిఎఫ్ ఆద్వర్యంలో కాకాని నాగేశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ పిఎస్ హరినాథ్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్ కుంచెం లక్ష్మీనారాయణ, నందిగామ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనెగుంట్ల యలమందయ్య, చిన్న నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగాల గంగరాజు, మండల కార్యదర్శి ఎంవిఎస్ బెనర్జీ, గడ్డం లక్ష్మీనారాయణ, టి.వెంకటాద్రి, బండారు రామారావు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న జయంతి

ప్రజాశక్తి-మైలవరం: స్వాతంత్ర్య సమరయోధులు, రైతు నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని బుధవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయం వద్ద ఉన్న గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జాతీయ అధ్యక్షులు పేరం శివ నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యామచంద్ర శేషు, ఉయ్యూరు నరసింహారావు, వీరంకి నరసింహారావు, వీరంకి ఆంజనేయులు పాల్గొన్నారు.

రివర్స్ పిఆర్‌సిని రద్దు చేయాల్సిందే

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు

నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపిఎస్ మెయిన్ గేటు వద్ద స్ట్రగుల్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, ఇంజనీర్లకు అన్యాయం జరిగే విధంగా 2018 ప్రకారం పవర్ జాక్ యాజమాన్యంతో చీకటి ముసుగులో చేసుకున్న నష్టదాయకమైన రివర్స్ పిఆర్‌సిని వెంటనే రద్దు చేయాలన్నారు. వెట్టి చాకిరీ చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈపీఎఫ్ టు జిపిఎఫ్ చేయాలన్నారు. పీసు రేటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులతో పాటు మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులందరికీ అలవెన్సులు, పే స్లిపులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2023 రేట్లకు అనుగుణంగా విద్యుత్ యాజమాన్యం పిఆర్‌సి అమలు చేసేంత వరకు ఉద్యోగ, కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర సీనియర్ నాయకులు ఓబులేసు, ఎన్టీఆర్ జిల్లా సిఐటియు మహిళా నాయకురాలు కమల మాట్లాడుతూ కార్మికులతో చర్చించకుండా రివర్స్ పిఆర్‌సిపై ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహేష్, స్ట్రగుల్ కమిటీ నాయకులు కె.వాసుదేవన్, ఏసోబు, మల్లికార్జునరావు, జాన్ రాజు, మోహనరావు, నాగరాజు, నోయెల్, కొండలరావు, బాబుజీ, కామేశ్వరరావు, టియన్‌టియుసి నాయకులు దుర్గారావు పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రాయప్ప

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడలో జరిగే ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్ పేర్కొన్నారు. బుధవారం నందిగామ కెవిఆర్ కాలేజీలో ప్రిన్సిపాల్ రాయప్ప పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గోపినాయక్ మాట్లాడుతూ విద్య వ్యాపారీకరణ, ప్రైవేటీకరణను ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తుందన్నారు. విద్యారంగ పరిరక్షణ, శాస్త్రీయ విద్యా విధానం,విద్యాహక్కు చట్టం అమలు, యూనివర్శిటీ గ్రాంట్స్ పెంపు, సంక్షేమ హాస్టల్స్ మౌళిక సదుపాయాలు, అద్దె భవనాల స్థానంలో సొంత భవనం నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పనకు అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాల, మున్సిపల్ పాఠశాలల్లో నాడు-నేడు పనులు ప్రారంభించాలని, 3, 4, 5 తరగతుల విలీనం ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ కాజు, హషేన్, రఘు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునేరు ఆయకట్టు రైతుల సదస్సు

ప్రజాశక్తి-వత్సవాయి: ఈ నెల 17వ తేదీన పెనుగంచిప్రోలు మునేరు పక్కన హరి గార్డెన్‌లో జరిగే మునేరు ఆయకట్టు రైతుల సదస్సు జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు కోరారు. పోలంపల్లి వద్ద మున్నేరుపై 130 సంవత్సరాల క్రితం సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్ట శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన భారీ వరదల కారణంగా ఆనకట్టకు మూడు చోట్ల గండ్లు పడ్డాయని పేర్కొన్నారు. పాత ఆనకట్టపై నాలుగు అడుగుల కాంక్రీట్ 20 మీటర్ల పొడుగునా కొట్టుకుపోయిందన్నారు. మునేరు ఆయకట్టుకు రావలసిన నీరు వృధాగా పోతుందన్నారు. దీని వల్ల పెనుగంచిప్రోలు, నందిగామ, వత్సవాయి మండలాల్లో 20 గ్రామాల్లో సుమారు 26 వేల ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేస్తున్న రైతుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ట్రై సెకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు కుందా కోటేశ్వరరావు నిరంతర దాతగా పేరు సంపాదించినట్లు గంపలగూడెం ఎంపీడీవో వైపి రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని 16 మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు ఉచితంగా అందజేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మధిరలో పెద్ద ఎత్తున కొన్ని సంవత్సరాల నుండి హోమియో ఆసుపత్రి నడుపుతున్నట్లు తెలిపారు. కోటేశ్వరరావు సతీమణి కుందా సావిత్రి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అండ్ నోటరీ కష్ణారెడ్డి, కుందా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-వత్సవాయి: పత్తిలో రసం పీల్చే పురుగులను గమనించి రైతులు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి కుమార్ అన్నారు. మండలంలో బుధవారం ఆయన పర్యటించి పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పైర్లో రసం పీల్చే పూరుగులైన తామర పురుగు, పెనుబంక, తెల్ల దోమ, పచ్చ దోమ, అవకాశం ఉందని తెలిపారు. రసం పీల్చే పురుగు నివారణకు మనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లు, ఆసిఫేట్ 2 గ్రాములు, అచేట మీఫ్రీడ్ ఒక గ్రామ్ లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రతి రైతు పొలం గట్లపై కంది సాగు వేసుకోవాలన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-కంచికచర్ల: ఎంతటి వారైనా సరే రహదారులపై అక్రమ కట్టడాలు కట్టి ప్రజలను ఇబ్బంది గురి చేస్తే సహించేది లేదని పంచాయతీ కార్యదర్శి మిర్జావలి హెచ్చరించారు. మండల కేంద్రమైన కంచికచర్ల పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఎంపీయూపీ (సత్రం బడి) సందులో ఉన్న రహదారి ఆక్రమణకు గురైందని జాతీయ రహదారికి రావాలంటే తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత, కార్యదర్శి దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనికి స్పందించిన సర్పంచ్ వేల్పుల సునీత, కార్యదర్శి మీర్జావలి రహదారిని పరిశీలించి పంచాయతీ సిబ్బందితో రహదారిపై ఉన్న ఆక్రములను తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ నాగుల మీరా, ఇల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

జిలానీ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని బుధవారం శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చుట్టుకుదురు శ్రీనివాసరావు, అప్సర్, కరీముల్లా మహబూబ్ సుభాని, జిలానీ, మసీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

యువగళానికి తరలివెళ్లాలి : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈ నెల 19న విజయవాడ చేరుకుంటుందని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత తరలివెళ్లాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల అధ్యక్షులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పాదయాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల నుంచి ప్రజలు వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, మేక వెంకటేశ్వర్లు, చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు, ముల్లంగి రామకష్ణారెడ్డి, యానాల గోపి, చావా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** యువగళం పాదయాత్ర చూసి వైసీపీ నేతలకు నిద్ర పట్టడం లేదని విజయవాడ పార్లమెంటరీ నియోజవర్గ టిడిపి నాయకులు కేశినేని శివనాథ్, నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ పట్టణంలోని తంగిరాల సౌమ్య కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గం నుంచి టిడిపి నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లి లోకేష్ పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, కౌన్సిలర్ కమోసాని సత్యవతి, టిడిపి నాయకులు ఎంద్రపల్లి శ్రీనివాసరావ , కోగంటి బాబు, రాజా, సైదా, కొండూరు వెంకట్రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** యువగళం మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కేశినేని శివనాద్ (చిన్ని) పిలుపునిచ్చారు. బుధవారం నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గం నుండి 20 వేల మంది తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్తు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.